


సూర్య
దినపత్రిక
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 25 | ఫిబ్రవరి | 2024 | పేజీలు : 8








# పోటెత్తిన జనం...



- హోరెత్తిన వనం
- వన ప్రవేశం చేసిన సమ్మక్క
- కన్నెపల్లికి చేరిన సారలమ్మ
- పూనుగొండ్లకు పగిడిద్దరాజు
- కొండాయికి గోవింద రాజులు
- ముగిసిన మేడారం జాతర



మేడారం , ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ : వరాల తల్లి సమ్మక్క వన ప్రవేశంతో మేడారం జాతర ముగిసింది. శనివారం సాయంత్రం పూజారులు గద్దెల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సమ్మక్కను చిలుకల గుట్ట కు, సారలమ్మ ను కన్నెపల్లికి , పగిడిద్ద రాజు ను పూనుగొండ్ల కు,, గోవింద రాజు ను ఏటూరు నాగారం మండలం కొండాయికి తీసు కెళ్లారు. నిన్నటి వరకు భక్తుల దర్శనానికి జనం మధ్య కొలువు దీరిన మిగతా 2లో..

## అమ్మవార్లను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్



2 లో

## ప్రపంచంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర

జాతరకు కోటి 45 లక్షల భక్తులు వచ్చినట్లు ప్రాథమిక అంచనా

జాతర నిర్వహణకు అత్యధిక నిధులు ఇచ్చిన సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు ధన్యవాదాలు

జాతర కోసం నిరంతరం కష్టపడ్డ అధికారులు, మీడి యాకు కృతజ్ఞతలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసూరి అనసూయ ( సీతక్క)




2 లో

# పోటెత్తిన జనం



మొదటి పేజీ తరువాయి..

అదివాసీల ఆరాధ్య దైవాలు.... వరాల తల్లులు సమ్మక్క సారలమ్మ భక్తులకు అశీస్సులు అందచేస్తూ వీడ్కోలు చెబుతూ శనివారం వన ప్రవేశం చేశారు. జాతర ప్రారంభం నుంచి ముగిసే వరకు తమ చెంతకు వచ్చిన భక్తులకు గద్దెలపై కొలుపు దీరిన అదిపరాశక్తులు దీవెనలను అందించారు. భక్తుల కోర్కెలను గుండెల నిండా నింపుకొని భారంగా వెళ్తున్నామంటూ వన దేవతలు జనం నుంచి వనంలోకి పయనమయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తల్లులను దర్శించుకున్నారు. పూజారులు సాయంత్రం గద్దెల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సమ్మక్కను చిలుకల గుట్ట కు తీసుక పోగా సారలమ్మను కన్నెపల్లికి , పడిగిద్ద రాజును పూనుగొండ్ల కు , గోవింద రాజును ఏటూరు నాగారం మండలం కొండాయికి తీసుకెళ్లారు. తల్లుల వన ప్రవేశంతో మహా జాతర ఘట్టం ముగిసింది.

### రోజు రోజుకు పెరగిన భక్తులు...

అసియాలో అతి పెద్ద అది వాసీ ఉత్సవంగా ప్రసిద్ది గాంచిన మేడారం జాతర ఈనెల 21 న మొదలు కాగా అంతకు నెల ముందు నుంచే భక్తులు వచ్చి మేడారం గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకోవడం మొదలైంది. రోజు రోజు కూ సంఖ్య పెరుగుతూ వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులతో మేడారం క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. సాధారణ భక్తులతో పాటు వీవీఐపి, వీఐపిల క్యూ లైన్లు కిట కిటలాడింది. సమ్మక్క సారలమ్మ , గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెల పై ఉన్న రోజే దర్శించుకోవాలని పెద్ద సంఖ్య లో భక్తులు మేడారానికి తరలి వచ్చారు. కాగా ముందస్తు మొక్కులతో కలుపుకుంటే కోటి 50 లక్షలకు పైగా భక్తులు వన దేవతలను దర్శంచుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

### తిరుగు వారంతో....

మాఘ శుద్ధ పౌర్ణమికి ముందు వారంలో మండమెలిగే పండుగతో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం అయింది. తల్లుల వన ప్రవేశం తరువాత తిరుగు వారం పండుగతో మేడారం సమ్మక్క పూజారులు జాతర పరిసమాప్తమైనట్లుగా ప్రకటిస్తారు. ఈ వారం పాటు భక్తుల రద్దీ కొనసాగుతునే ఉంటుంది.



## అమ్మవార్లను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్



మేడారం ఫిబ్రవరి24 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ మహా కుంభ మేళా అయిన మేడారం జాతర సందర్బంగా గద్దెల మీద కొలువైన సమ్మక్క, సారాలమ్మా ను శనివారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ దర్శించుకున్నారు.ముందుగా గద్దెల ముందు ఏర్పాటు చేసిన తులాభారం వద్ద స్పీకర్ తన 72 కిలోల ఎత్తు బంగారాన్ని సమర్పించారు.అనంతరం గద్దెల వద్దకు చేరుకొని చీర, గాజులు, పసుపు, కుంకుమ సమర్పించి తల్లులకు పూజలు చేసారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయము గా పనిచేసి జాతర ను అత్యంత వైభవం గా నిర్వహిస్తున్నారని వారందరిని స్పీకర్ అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జాతర కు వచ్చిన ప్రతీ భక్తున్ని అమ్మవారు ఆశీర్వదిస్తారని స్పీకర్ అన్నారు. స్పీకర్ వెంట రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క తదితరులు ఉన్నారు

## స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి



కాళేశ్వరం ఫిబ్రవరి 24:మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా వారు ఆలయం చేరుకోగానే అర్చకుల వేద మంత్రాలతో ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు పాలాభిషేకాలు శుభనంద (పార్వతి) దేవీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రాలతో సన్మనించి ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు జడ్జీలు, కోర్టు సిబ్బంది డిఎస్పీ రాంమోహన్ రెడ్డి, మహదేవపూర్ సీ ఐ రాజేశ్వర్ రావు, ఎస్సై భవానీ సేన్ ఆలయ సూపరింటండెంట్ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర

### జాతరలో లోటు పాట్లు ఉంటే స్వీకరిస్తాం

### రానున్న జాతరకు సరి చేసుకుంటాం

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసురి అనసూయ ( సీతక్క)

మేడారం , ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్: అసియాలోనే కాదు ప్రపంచంలోనే అతి పెద్ద జాతర మేడారం జాతర అని పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మధ్యాహ్నం వరకే కోటి 45 లక్షల భక్తులు వచ్చినట్లు ప్రాథమిక అంచన ఉందని చెప్పారు. రవాణా శాఖ 6వేల బస్సులను నడిపిందని శుక్రవారం సాయంత్రం వరకు 12వేల ట్రిప్పులు నడిపినట్లు చెప్పారు. 10 నుండి 12కిలో మీటర్ల వైశాల్యంలో ఇంత మంది రావడం ఈ ప్రాంత బిడ్డగా గర్వకారణ మన్నారు. మేడారం వచ్చిన భక్తులు అందరికి తల్లుల దర్శనంఅయ్యేంత వరకు యంత్రాంగం పని చేస్తుందన్నారు. వరదల మూలంగా మేడారం రోడ్లు భవనాలు మునిగి పోయా యని తక్కువ సమయంలో వాటిని మరమ్మత్తులు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసిన ట్లు చెప్పారు. జాతర నిర్వహణకు అత్యధిక నిధులు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, మంత్రులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రావాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎండ తీవ్రత ఉన్న రద్దీ తగ్గలే అని గంటలో వన ప్రవేశం ఉన్న ఇంకా భక్తులు రద్దీ కొనసాగుతుందని చెప్పారు. 5090 మంది పిల్లలు తప్పి పోయారని ఇప్పటికే 5062 మంది పిల్లలను వారి కుటుంబానికి అప్ప చెప్పినట్లు తెలిపారు. మిగిలిన పిల్లలు సురక్షితంగా ఉన్నారని వారిని వారి కుటుంబ సభ్యులకు జంపన్న వాగు దగ్గర ఉన్న మిస్సింగ్ పా యింట్ దగ్గర కు రావాలన్నారు.

### మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు...

వార్తలను ఎప్పటికప్పుడు బయట ప్రపంచానికి చెరవేసిన మీడియా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతర కోసం నిరంతరం కష్ట పడ్డ అధికారులు , మీడియా కు కృతజ్ఞతలు చెప్పారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర 20 శాఖల అధికారులు జాతర ఏర్పాట్ల కు కష్టపడ్డారని పేర్కొన్నారు. జాతరలోటు పాట్లు ఉంటే స్వీకరిస్తామని రానున్న జాతర కు సరి చేసుకుంటామని మంత్రి సీతక్క తెలిపారు. సమావేశంలో కలెక్టర్, ఎస్పీ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి24,మేజర్ న్యూస్ (సూర్య): పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మార్చి, 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతానికి అదనపు కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమన్వయ సమావే శంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరముల లోపు 62071 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.మార్చి మూడవ తేదీన పోలియో చుక్కలు వేసేందుకు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టినందున సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయం సాధించాలన్నారు.ప్రధానంగా మురికివాడలు లక్ష్యంగా పెట్టుకోవాలని బస్టాండ్ రైల్వే స్టేషన్ వంటి ప్రధాన కేంద్రాలలో పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.పల్స్ పోలియో చుక్కల విశిష్టతపై విస్తృత ప్రచారం చేపట్టాలని గ్రామాలలో పట్టణాలలో ర్యాలీలు నిర్వహించాలని ఫ్లెక్సీల ద్వారా ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మార్చి మూడో తేదీన ఉదయం 7 గంటల నుండి పల్స్ పోలియో కార్యక్రమం మొదలవుతుందని సాయంత్రం 6 గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందన్నారు.అంతేగాక పోలియో చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది మొబైల్ వాహనంలో పర్యటించ నున్నందున పల్స్ పోలియో చుక్కలు అందని చిన్నారుల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అందుబాటులో లేనివారు మార్చి 4 , 5 తేదీలలో ఇంటింటి సర్వే చేపట్టి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది పర్యటించాలన్నారు మార్చి ఒకటి నుండి మూడవ తేదీ వరకు నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమన్వయ సమావేశంలోజడ్పీ సీఈవో రమాదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి అంబరీష, మున్సిపల్ కమిషనర్ రవీందర్, విద్యాశాఖ ఏసీఈ అధికారి శ్రీరాములు, డివిజనల్ పంచాయతీ అధికారి గంగా భవాని, విద్యుత్ శాఖ ఏడిఈ ఇందిర, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయకుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ,పొంగులేటి, శ్రీనివాస్ రెడ్డిని ,కలిసిన ఎమ్మెల్యే, మామిడాల ,యశస్విని రెడ్డి



తొర్రూర్. ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్. పాలకుర్తి, నియోజకవర్గ ,అభివృద్ధి, పనులు, సమస్యలపై రెవెన్యూ పౌరసరఫరాలు ,గృహ ,నిర్మాణ, .సమాచార,శాఖ సమస్యలపై, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. గారిని, కలిసి సమస్యలపై వినతి పత్రం ఇచ్చినారు. పాలకుర్తి. నియోజకవర్గం, లో చెన్నూరు, రిజర్వాయర్, భూములు, కోల్పోయిన, బాదిత రైతులకు, అదేవిధంగా పాలకుర్తి రిజర్వాయర్, బొమ్మెర గ్రామంలో భూములు, కోల్పోయిన ,బాధిత రైతులకు, వెంటనే ,నష్టపరిహారం ,అందేలా చూడాలని ,అదేవిధంగా, పాలకుర్తి, నియోజకవర్గ, వ్యాప్తంగా అన్ని ,గ్రామాలలో, ఎస్సారెస్పీ ,కెనాల్ ,ద్వారా రైతులకు సాగునీరు ,అందేలా చూడాలని మంత్రి పొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి , గారిని ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి గారు కోరినారు.



# కోటగుళ్లలో ఎంపీడీవో దంపతుల పూజలు

గణపురం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్, అనసూర్య దంపతులు శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలు ఆవిష్కరణ

### ఎస్ఐ గంద్రాతి సతీష్



నర్సింహులపేట ఫిబ్రవరి 24 సూర్యా మేజర్ న్యూస్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కరపత్రాలు ఆవిష్కరణ ఎస్ ఐ గంద్రాతి సతీష్. శనివారం మండలంలోని జయపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కడపత్రాలను ఆవిష్కరించారు. మార్చి మూడో తారీఖు ఆదివారం ఉదయం 10 గంటలకు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఉంటుందని వారు అన్నారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల యాకూబ్, నెలకుర్తి నరసింహారెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి,నెలకుర్తి అశోక్ రెడ్డి, నెల కుర్తి లింగారెడ్డి, రావుల శ్రీను, మందుల యాకయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిళ్ళ శ్రీనుభాబు జన్మదిన వేడుకలు

### 51 కిలోల భారీ కేకుతో సంబరాలు



కాటారం, ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్:శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు జన్మదిన వేడుకలు శనివారం మండలం కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.51 వ పుట్టినరోజును గుర్తుచేసేలా 51 కిలోల భారీ కేకును కట్ చేశారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలితోపాటు వివిధ గ్రామాలలో శ్రీను బాబు జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం



ఆంజనేయ స్వామి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తండ్రి ఆశయ సాధనలో శ్రీధర్ బాబుకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజల అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుంటారని పేర్కొన్నారు. శ్రీను బాబు జీవితంలో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.






# పోటెత్తిన భక్తజనం

























# జనసంద్రంగా మేడారం













# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆత్మకూరు ఫిబ్రవరి 24, (సూర్య న్యూస్): ఆత్మకూరు మండలంలోని హౌస్బుజుర్గు గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఎస్డి ఇమామ్, ఆత్మకూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు చింతపట్ల సమ్మయ్య కుటుంబాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండదండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ,పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి ఖాజ, సీనియర్ నాయకులు ఉప్పుల సుదర్శన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి , హౌస్ బుజుర్గ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాసిం, ఇఫ్తాకర్, కరీం తదితరులు పాల్గొన్నారు

# మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా ఆయుష్ శాఖ అధికారులు నిరంతర కృషి

## వరంగల్ ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ బిరవి నాయక్



మేడారం ఫిబ్రవరి 24 మెజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఉచిత సేవలు అందించడమే లక్ష్యంగా జాతర ప్రారంభమైన మొదటి నుండి చివరి వరకు మొత్తం ఆరు రోజులపాటు తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ మెగా శిబిరం టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో ఉచితంగా ఆయుర్వేద హోమియో, యునాని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనైనదని ప్రాంతీయ ఉపసంచాలకులు వరంగల్ డాక్టర్ బి రవి నాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యం ప్రశాంతి ఐఎఎస్ డైరెక్టర్ ఆయుష్ హైదరాబాదు ఆదేశానుసారం జాతరలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజారోగ్య రక్షణ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంగ్లీష్ వైద్యం కన్నా యునాని హోమియోపతి వైద్యం ఎటువంటి దుష్ప్రభావాలు లేని వైద్యం అని తెలిపారు. జాతరలో ఆరు రోజులుగా ఆయుర్వేద నుండి 1350, హోమియో నుండి 1450 యునాని నుండి 1250 మందికి చికిత్స ఇచ్చి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి నిరంజన్ మహేందర్, ఎస్ హెచ్ ఓ లు రామకృష్ణ రాజేందర్ రావు, సంజీవ్ కుమార్, కుమారస్వామి, సత్యం, మంజుల, 50 మంది వైద్యాధికారులు మరియు మెగా మెడికల్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో బ్లాక్ డే నిర్వహించిన అఖిలపక్షం



## యువ రైతు శుభకరణ్ సింగ్ మృతికి మోడీ సర్కారే బాధ్యత వహించాలి అఖిలపక్ష రైతు సంఘాల డిమాండ్..!!

బయ్యారం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ (సూర్య): సంయుక్త కిసాన్ మోర్చా (ఖిఓఖి) ఇచ్చిన బ్లాక్ డేపిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రైతాంగం పై కాల్పులు జరిపి 23 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ మృతికి 25 మంది రైతులను క్షతగాత్రులను చేసిన, ఆర్.ఎస్.ఎస్,బిజెపి,మోడీ సర్కార్ అనాగరిక,పాసిస్ట్ నియంతృత్వ విధానాలకు నిరసనగా బ్లాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మండ రాజన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం,జిల్లా నాయకులు రామగిరి బిక్షం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉమ్మగాని సత్యనారాయణ, మాట్లాడుతూ,చరిత్రత్మకమైన రైతాంగ పోరాటం ఫలితంగా మోడీ సర్కార్ రైతాంగానికి క్షమాపణ చెప్పి, రైతాంగ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తానని చెప్పి లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా, నిరంకుశంగా రైతాంగ ఉద్యమాలను అనిసి వేస్తున్న,క్రమంలో మోడీ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని హర్యానా, పంజాబ్,లక్షల మంది రైతాంగం తమ వాహనాల్లో శాంతియుతంగా ఢిల్లీకి యాత్ర నిర్వహిస్తున్నటువంటి క్రమంలో హర్యానా,పంజాబ్ బార్డర్లో రైతాంగం పై,నరేంద్ర మోడీ ప్రభుత్వం పాశవికంగా దాడులు, దమన కాండను కొనసాగిస్తూ భాష వాయి గోశాలను, టియర్ గ్యాస్. వాటర్ కెనాల్స్,రబ్బర్ బుల్లెట్ల ద్వారా,విశ్శక్షనరైతంగా కాల్పులు జరిపి పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన శుభకరంసింగ్ ను పొట్టన పెట్టుకొని 25 మంది రైతులను క్షతగాత్రులను చేసిన నియంతృత్వ నరహంతక మోదీ సర్కార్ కు తగిన బుద్ధి చెప్పాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ,పాసవిక, మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా రైతాంగం, అన్ని వర్గాల ప్రజలు సమరసిల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నంబూరి మధు, తుడుం వీరభద్రం,రామచంద్ర మురళి, అల్లాల బిక్షం, చంటి, మోహన్,శీలంశెట్టి వెంకన్న, తేజావత్ హుస్సేన్,అజ్మీర తేజ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన మహా జాతర తిరుగుప్రయాణమైన భక్తులు

తాడ్వాయి ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ సూర్య: ఆసియాలోనే అతిపెద్ద జాతరగా పేరు గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు దేశం నలుమూలల నుండి భక్తులు పోటెత్తి వచ్చారు.నాలుగు రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులతో కిట కిట లాడాయి. అయితే నేడు సమ్మక్క,సారలమ్మ అమ్మవార్లు వనప్రవేశం జరుగుతున్న నేపథ్యంలో అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులు తిరిగి వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు.భక్తుల తిరుగు ప్రయాణం సందర్భంగా ఆర్ టి సి బస్టాండ్ ప్రాంతం లోని క్యూ లైన్లు నిండిపోయాయి.ఇప్పటి వరకు దాదాపు పదివేల ట్రిప్పుల బస్సులు నడి చినట్లు అధికారులు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గుడారాలు,టెంట్లు కాళిగా దర్శనమిస్తున్నాయి.తమ యొక్క సామగ్రినీ,పిల్లలను చేతిలో పట్టుకొని తిరుగు ప్రయాణం సాగిస్తున్నారు.



# జర్నలిస్ట్ శంకర్ గౌడ్ పై దాడి దుర్మార్గమైన చర్య

## ఇదీ పత్రికల స్వేచ్ఛను హరించడమే మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ లో తెలంగాణం దిన పత్రిక సీఈఓ,ఎడిటర్ శంకర్ గౌడ్ పై దుండగులు దాడి చేసి కొట్టడం దుర్మార్గమైన చర్య అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజాలు చెప్పే జర్నలిస్ట్లపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. తన కలం ద్వార అవినీతిని ప్రజలకు, ప్రభుత్వంనకు తెలియచేస్తున్నాడనే కక్షతో కొందరు రౌడీలు దాడి చేసి కొట్టడం దారుణమన్నారు. నిశపక్షపాతంగా వార్తలు రాసే వారిపై దాడులు చేయడం వంటి చర్యలు పత్రికా స్వాతంంత్రాన్ని హరించడమేనని,నియంత పోకడలు ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనవి అని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ ల విషయంలో పాలకుల పోకడలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం చేస్తామని, పత్రికా స్వేచ్ఛను కాపాడతామని హామీలు ఇచ్చి, అధికారం లోకి వచ్చాక ఆ హామీలు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల తప్పులను వార్తలతో ఎత్తి చూపితేనే పాలకులు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లపై దాడులు పాల్పడితే 10 సంవత్సరాల జైలు శిక్ష అని ప్రకటించిన తర్వాత కూడా దాడులు జరగటం దారుణమన్నారు.ఏది ఏమైనప్పటికి పత్రికా, మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. జర్నలిస్ట్ శంకర్ గౌడ్ పై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్ట్ లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. కొందరు దుండగుల దాడికి గురైన శంకర్ గౌడ్ కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని రమేష్ గౌడ్ తెలిపారు.

## మహాదేవపూర్‌లో కోర్టులు ఏర్పాటు చేయాలని హైకోర్టు జడ్జికి విజ్ఞప్తి

### ఎంపీపీ బి.రాణీ రామారావు



మహాదేవపూర్, ఫిబ్రవరి24. మేజర్ న్యూస్ సూర్య: మారుమూల అటవీ ఆదివాసీ ప్రాంతమైన పాతతాలుక కేంద్రమైన మహాదేవపూర్ లో సబ్ కోర్టు, మునిసిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్. రాజేశ్వర రావు కు ఎంపీపీ బి. రాణీరామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం మహాదేవపూర్ పాత ఎంపిడిఓ కార్యాలయంలో కోర్టు ఏర్పాటు కోసం హైకోర్టు న్యాయమూర్తి పరిశీలించారు. ఈ సంధ్భంగా ఎంపిడిఓ కార్యాలయం కు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వర రావు ను ఎంపీపీ రాణీరామారావు పట్టు శాలువాతో సన్మానించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నిజాం సర్కారు మహాదేవపూర్ లో కోర్టు, పోలీస్ స్టేషన్, నీటిపారుదల శాఖ కార్యాలయం, పట్టు పరిశ్రమ కార్యాలయం ఏర్పాటు చేసిందని, మహాదేవపూర్ పంచాయితీ సమితి నుంచి కాటారం, మహా ముత్తరం, మలహర్, పలిమెల మండలాలు విడిపాయినాయని, మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ల సరిహద్దుల్లోని ఆదివాసీ, గిరిజనులకు న్యాయ సేవలు అందించేందుకు మహాదేవపూర్ లో కోర్టులు ఏర్పాటు చేయాలని ఎంపీపీ విజ్ఞప్తి చేశారు. సబ్ కోర్టు, మునిసిఫ్ కోర్టుల ఏర్పాటు కోసం అవసరమైన భవనాలను ఏర్పాటు చేస్తామని హైకోర్టు న్యాయమూర్తి కివారు విజ్ఞప్తి చేశారు. కోర్టు ఏర్పాటు కోసం పాత ఎంపిడిఓ కార్యాలయం తో పాటు మాడా కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం న్యాయశాఖకు కేటాయిస్తామని ఎంపీపీ బి.రాణీరామారావు హైకోర్టు న్యాయమూర్తి కి విన్నవించారు.ఈ కార్యక్రమం లో భూపాలపల్లి, ములుగు జిల్లా జడ్జీలు, జూనియర్ జడ్జీలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, డీ ఎస్ పీ,రామ్మోహన్ రెడ్డి సి. ఐ,రాజేశ్వర్ రావు ఎస్. ఐ,ప్రసాద్ ఇంచార్జీ తాసిల్దర్, కృష్ణ ఐకేపీ ఎపిఎం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువనేత దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన వేడుకలు



మహాదేవపూర్. ఫిబ్రవరి 24. మేజర్ న్యూస్ సూర్య: రాపల్లికోట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుద్దిల్ల శ్రీను బాబు జన్మదిన సందర్భంగా శ్రీను బాబు చిత్ర పటానికి పంచామృతాలతో అభిషేకం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి, నిరుపేద కుటుంబాలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కాట్రేవుల నవీన్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, కాంగ్రెస్ నాయకులు బొగ్గుల తిరుపతి, కాటవెని రాజయ్య, చంద్రయ్య, అట్టెం రాజు, ఐలయ్య, రమేశ్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కురవి(సీరోల్) మేజర్ న్యూస్ (సూర్య): కురవి, సీరోల్ మండల పరిధిలో నేడు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.మహాశివరాత్రి జాతర సందర్భంగా లెవెన్ కె.వి లైన్ లలో చెట్లు కొట్టుట కార్యక్రమం కలదు కావున వినియోగదారులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## కోర్టు కొరకు భవనాలను పరిశీలించిన హై కోర్ట్ జడ్జి

మహాదేవపూర్, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ లో కోర్టు ఏర్పాటుకు కొరకు మండల కేంద్రం లోని పాత మండల పరిషత్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవ నాలను హై కోర్టు జడ్జి ఎన్ రాజేశ్వర్ రావు పరిశీలించారు. ఆయన వెంట భూపాలపల్లి, ములుగు జిల్లాల జడ్జిలతో పాటు ఎంపీపి రాణిబాయి. కాటారం డి ఎస్ పి రామ్మోహన్ రెడ్డి, ఇంచార్జి తహసీల్దార్ కృష్ణ, మహాదేవపూర్ సి ఐ రాజేశ్వర్ రావు, ఎస్ ఐ ప్రసాద్,మండల ప్రజాప్రతినిధులు, పలు కార్యాలయాల సిబ్బంది వున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### రాయపర్తి ఎస్సై వడ్డే సందీప్



రాయపర్తి(ఫిబ్రవరి 24) మేజర్ న్యూస్ సూర్య; యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దూరంగా ఉండాలని రాయపర్తి ఎస్సై వడ్డే సందీప్ కోరారు శనివారం మండల కేంద్రంలోని రోడ్ల వెంట తిరుగుతున్న యువకులకు ఎస్ఐ సందీప్ కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లు అయితే తమ విలువైన జీవితాలు తారుమారు అవుతాయన్నారు మీపై మీ తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు ఎవరైనా శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించినట్లయితే ఎంతటి వారి కైనా చర్యలు తప్పవు అన్నారు ఈ సందర్భంగా చెడు వ్యసనాలకు అలవాటు పడినట్లయితే జరిగే అనర్థాల గురించి యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు

## జర్నలిస్టుపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

### ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్



కాటారం ఫిబ్రవరి 24, మేజర్ సూర్య న్యూస్ :న్యూస్ లైన్ తెలంగాణం తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ సీనియర్ జర్నలిస్టు శంకర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీకి కిరణ్ డిమాండ్ చేశారు. విలేకరిపై దుండగులు చేసిన పైశాచిక దాడి ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కిరణ్ కాటారం మండల కేంద్రంలో మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేసిన దుండగులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి తమ కలం తో గలాన్ని వినిపిస్తుంటే వారిపై దాడులు చేయడం సమంజసం కాదని, పనికి మాలిన చర్య అని అభివర్ణించారు. ఇలాగే జర్నలిస్టులపై దాడులు కొనసాగితే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని కిరణ్ పేర్కొన్నారు

## 317 జీఓ పైన ప్రభుత్వం సబ్ కమిటి వేయడం శుభసూచకం

### పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ నూతన ప్రభుత్వం 317 జీఓ పైన ముగ్గురు మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ లతో సబ్ కమిటీ వేయడం శుభ సూచకం అని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా చెన్నారావు పేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఈ కమిటిలకే పరిమితం కాకుండా ఈ లోక్ సభ ఎన్నికల లోపే ఉద్యోగ ఉపాధ్యాయులకు గుది బండ గా మారిన 317 జిఓను రద్దు చేసి వారి స్థానికత ఆధారంగా బదిలీలు చేసి ఇది ఉద్యోగుల ప్రభుత్వం అని రుజువు చేసుకోవాలన్నారు. అంతేకాక ఈ సబ్ కమిటీ రిపోర్ట్ కోసం ఉద్యోగ సంఘాల సలహాలు, సూచనలు తీసుకోవాలని కమిటి రిపోర్ట్ ను త్వరగా ప్రభుత్వానికి అందజేస్తారనే ఆశాభావం ఉందని ఆయన అన్నారు.

## 26న శ్రమశక్తి పురుషుల పొదుపు సంఘం 24 వ వార్షిక మహాసభ

### సంఘ అధ్యక్షులు ముత్యం సాంబయ్య

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రమశక్తి పురుషుల పొదుపు సంఘం 24 వ వార్షిక మహాసభ ఈనెల 26న సోమవారం నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు ముత్యం సాంబయ్య శుక్రవారం తెలిపారు. సంఘ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు వార్షిక మహాసభ ప్రారంభమవుతుందన్నారు. సంఘ సభ్యులు అందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి

చెన్నారావుపేట (సూర్యబ్ మేజర్ న్యూస్): మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ లో మహిళ ఏఎన్ఎం పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి తెలిపారు. 18 నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ కలిగి ఉండి ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలలో ఏఎన్ఎం ట్రైనింగ్ చేసి వరంగల్ జిల్లాకు చెందిన వారై ఉండాలన్నారు. ఈనెల 29న సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తులు అందించాలన్నారు. అలాగే గత డిసెంబర్ 2023 లో ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామన్నారు. కావున తిరిగి వారు దరఖాస్తు చేసుకోనవసరం లేదని ఆమె తెలిపారు.

## ఆర్టీసీ ఆదాయం 11 లక్షల 2 వేలు

చిట్యాల, ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్: చిట్యాల మండల కేంద్రం నుంచి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సు పాయింట్ ద్వారా ఆర్టీసీకి రూ.11 లక్షల2 వేల ఆదాయం వచ్చిందని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈనెల 20 నుంచి 24 వరకు మండల కేంద్రంలో చిట్యాల, మొగుళ్లపల్లి టేకుమట్ల మండల ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టిసి బస్సు పాయింట్ నుంచి 134 ట్రిప్పుల ద్వారా సుమారు 4500 మంది భక్తులను మేడారానికి తరలించినట్లు డిపో మేనేజర్ రవిచందర్ చెప్పారు. తిరుగు ప్రయాణంలో కూడా మండల కేంద్రానికి భక్తులను సురక్షితంగా చేర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ క్యాంప్ ఇంచార్జ్ మాసు కొమురయ్య, సిబ్బంది సాద నందకుమార్, క్యాతం రాజేందర్, ఓదెల నరసింహారాములు, సారయ్య, గౌడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన

# పూరేడు గుట్ట జాతర







### వన దేవతలకు మొక్కులు చెల్లించిన ఈవో

### నేడు వెంచరామిలో హుండీల లెక్కింపు

చిట్యాల, ఫిబ్రవరి 24, మేజర్ న్యూస్: మండలంలోని పూరేడు గుట్ట మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర చివరి రోజు శనివారం వన దేవతలను వన ప్రవేశం చేయడంతో జాతర ప్రశాంతంగా ముగిసింది. నాలుగు రోజులుగా తల్లుల దర్శనం కోసం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి రెండు లక్షల పైగా భక్తులు వచ్చి తల్లుల దర్శనం చేసుకున్నారని ఎండోమెంట్ ఈవో నాగేశ్వరరావు, ఆఫీసర్ మధు, ఉత్స కమిటీ అధ్యక్షులు మల్లారపు మురళి తెలిపారు. శనివారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజారులు ఎండోమెంట్ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లులను భక్తి శ్రద్ధలతో సార్లమ్మను ఓడేడుకు సమ్మక్కను పూరేడు గుట్టలో వన ప్రవేశం చేశారు. జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, ఉత్సవ కమిటీ ఆనందం వ్యక్తం చేశారు. జాతర నిర్వహణలో పని చేసిన ఉత్సవ కమిటీ సిబ్బంది, సంబంధిత అధికారులను భక్తులు అభినందించారు. పూరేడు గుట్ట జాతర హుండీల లెక్కింపు ఆదివారం వెంచరామి గ్రామ పంచాయతీలో లెక్కించడం జరుగుతుందని ఈవో నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ మండల వర్కిం గ్ కమిటీ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జనం నుండి వనంలోకి ముగిసిన జన జాతర

### చివరి రోజు దర్శించుకున్న

### మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్

మేడారం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్( సూర్య) : వనదేవతలను చివరి రోజు కావడంతో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ వనదేవతలను శనివారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.సమ్మక్క సారలమ్మ జాతర శనివారంతో ముగిసింది ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభమైన చింతల గట్టు వట్టి వాగు జాతర శనివారం ముగిసింది . ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిగే జాతర ఆలయ కమిటీ పెద్దలు అన్ని ఏర్పాట్లు చేసింది జాతరకు సుమారు పది లక్షల పైగానే భక్తులు వచ్చి ఉంటారని అంచనా. వనదేవతలు తిరిగి ప్రవేశంప్రవేశం శనివారం సాయంత్రం ఆదివాసుల సంప్రదాయ పూజలు చేసి గద్దెల వద్ద పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం వనదేవతలను తిరిగి అడివిలోనికి వంద ప్రవేశం తరలించారు సమ్మక్కను సూర్యుని గుట్టకు సారలమ్మను మట్టేవాడకు పగిడిద్దరాజు కొమురం భీమ్ గూడెం నాగులమ్మ గోపాలపురం జంపన్న గౌరిమిళ్ళ గ్రామాలకు తరలించారుచివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో చింతల గట్టు వట్టేవాగు జాతరను దర్శించుకోవడానికి వేలాదిమంది తరలివచ్చి మొక్కులను తీర్చుకున్నారు కొలిచిన వారికి కొంగుబంగారం చేసే







వనదేవతలను దర్శించుకోవడానికి ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఖమ్మం సూర్యాపేట హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్శించుకున్నారు. చింతల గట్టు వట్టేవాగు సమ్మక్క సారలమ్మ జాతర నాలుగు రోజులపాటు మండలంలోని వట్టి వాగు అడవి ప్రాంతాలు లో కొనసాగిన చింతల గట్టు వట్టేవాగు సమ్మక్క సారలమ్మ జాతర శనివారం నాటితో జాతర ముగిసింది జాతర ప్రారంభం నుండి గూడూరు మండలం తో పాటు మానుకోట జిల్లా ఖమ్మం కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లా తో పాటు హైదరాబాద్ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద పెద్ద ఎత్తున తరలివచ్చిన వనదేవతల భక్తులు ఆ తల్లులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ప్రధాన జాతర నిర్వహణ సందర్భంగా పలు ప్రాంతాల నుండి సమ్మక్క సారక్క పగిడిద్దరాజు గోవిందరాజులు నాగులమ్మ దేవతలను గద్దెలకు తరలించే ప్రక్రియ ఈ మినీ జాతరలో ఉండనప్పటికీ జాతర సంప్రదాయ రీతిలో సంప్రదాయ వడ్డెలు నిర్వహించవలసిన తంతు సంతా కొనసాగించారు మండలానికి చెందిన పలువురు అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా ఆ తల్లులను దర్శించుకొని మొక్కుకున్నారు జాతర ముగింపు కారణంగా శనివారం భక్తుల పలచబడింది ఆరోజు సాయంత్రం వరకు జాతరలో వెలిసిన దుకాణాలను కూడా తొలగించారు గూడూరు మండలానికి చెందిన ప్రజలు శనివారం చింతలగట్ట జాతరను సందర్శించి వనదేవతలను దర్శించుకున్నారు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు మినీ జాతర విజయవంతం కావడం వల్ల జాతర కమిటీ అధ్యక్షుడు వెనుక నాగయ్య పూజారి కమిటీ అధ్యక్షులు దారం సిద్దు ఆనందం వ్యక్తం చేశారు.

